ఓం నారాయణ - ఆదినారాయణ

# అవధూత లీల

## అధ్యాయము - 20

## ధర్మాచరణ



**ప్రతి మానవుడు సుఖశాంతులతో తృప్తిగా జీవించాలని తలుస్తాడు. కానీ అట్టి సుఖము, శాంతి, తృప్తి అనునవి మన మాచరించే ధర్మము వల్ల మాత్రమే**
52 **లభిస్తాయని ఎన్ని శాస్త్రాలు ఘోషించినా, మహాత్ములందరూ ఎలుగెత్తి చాటినా ఆశాబద్ధుడైన మానవునకు అట్టి ఆచరణ దుస్సాధ్యమైంది. ఇట్టి ధర్మాచరణ మన నిత్యజీవితంలో సహజసిద్ధమ య్యేందుకు మహనీయుల సాంగత్యమొక్కటే శరణ్యమని భగవద్గీతాది గ్రంథాలన్నీ చెపుతున్నాయి.** వారి ప్రత్యక్ష సాన్నిధ్యము లభించనప్పుడు మహాత్ముల చరిత్ర పారాయణ కూడా మహాత్ముల ప్రత్యక్ష సాన్నిధ్యముతో సమానమని ఎందరో భక్తుల అనుభవాలు ఋజువు చేస్తున్నవి. మహనీయుల చరిత్ర పారాయణ ద్వారా అనేకమంది భక్తులలో కల్గిన హృదయ పరివర్తనే ఇందుకు నిదర్శనము. అట్టి ధర్మాచరణను గూర్చి శ్రీస్వామివారు ఏనాడూ పెద్దగా ఉపన్యసించకున్ననూ శ్రీస్వామివారి నిత్యజీవిత సంఘటనల నుండి ఇట్టి ధర్మబోధ వినగల్గినవారికి అనుక్షణమూ వినిపిస్తూనే ఉంటుంది.

కొల్లకూటి బుజ్జయ్యగారు ప్రతినిత్యం శ్రీస్వామివారి సన్నిధిలో ఎక్కువ కాలం గడిపేవారు. ఒకప్పుడు ఎందుకోగాని ఊరిలో ఉండి కూడా పది రోజులు శ్రీస్వామివారి దర్శనానికి రాకుండా వీధులలో రచ్చమీద కూర్చొని మాట్లాడుతూ కాలం గడిపేవాడు. పదకొండవ రోజున శ్రీస్వామివారి దగ్గరకొస్తే శ్రీస్వామివారు వీరిని చూపుతూ, **"ఏ వూరయ్యా ఆయినది?" అని అన్నారు. తన ప్రవర్తనకు బుజ్జయ్య పశ్చాత్తాప పడ్డారు. గురువును పక్షానికీ,**
53 **మాసానికి, కనీసం ఆరు మాసాలకైనా ఒక్కసారి విధిగా దర్శించాలని శాస్త్రం, ఈ శాస్త్ర వాక్యం వారి మహాసమాధి అనంతరం గూడా వర్తిస్తుంది.** సద్గురువు జనన మరణాల కతీతుడు గనుక వారితో భక్తులకు గల అనుబంధం వారి మహాసమాధి అనంతరం కూడా కొనసాగుతూంటుందని శ్రీరమణమహర్షి

చెప్పారు. సూర్యచంద్రాదులున్నంత వరకూ తామక్కడే ఉంటామని శ్రీస్వామివారు మనకు వాగ్దానం చేశాక వారి సమాధిని దర్శించడం, వీలైనంతకాలం అక్కడ గడపడం మనకెంతో శ్రేయస్కరం.

నాగులవెల్లటూరు వాస్తవ్యులు మంగమ్మ ఒక రోజు ఉపవాసమున్నది. ఆ రోజు శ్రీస్వామివారు ఆమెతో "అందరికీ అన్నం పెట్టి నీవు తిని రామ్మా" అన్నారు.

"ఈరోజు శివరాత్రి స్వామీ! ఉపవాసం ఉన్నాను" అన్నది మంగమ్మ, "అబ్బే అన్నం చూస్తూ వుళ్ళామ్మా? తినేసిరా" అన్నారు శ్రీస్వామివారు. అంటే అన్నం తినాలనే కోరిక, ఆకలి ఉంటాయి కనుక తినటమే మంచిదని శ్రీస్వామివారి భావం. అలానే ఆమె అన్నం తిని వచ్చింది. ఆకలితో నకనకలాడుతూ ఎప్పుడెప్పుడు దీక్ష విరమించి అన్నం తిందామా అన్న తలంపు ఉన్నంత సేపు అన్నం తినినట్లే లెక్క. తినాలనే కోరిక లేకుంటే తప్ప ఆ కోరిక ఉన్నంత సేపు తినకుండా ఉండినా తినినవాళ్ళ క్రిందే లెక్క. దీనినే భగవద్గీత మిథ్యాచారమని చెప్పింది. అందుకే శ్రీస్వామివారు ఆమె సంస్కారమునకు ఉపవాసం తగదని చెప్పారు. కానీ కొందరిని శ్రీస్వామివారు ఉపవాసముండమని ప్రోత్సహించేవారు. ఉదా: రోశిరెడ్డిగారిని ఒకప్పుడు ఐదు రోజులు ఆహారం లేకుండా ఉంచారు. అది వారి సంస్కారమునకు తగినది గనుక అలా చేశారు.

శ్రీస్వామివారు సామాన్యంగా ఎవరింటిలోకీ వెళ్ళేవారుగారు. కాని 1978 సంవత్సరంలో శ్రీస్వామివారు కలిచేడు నరసారెడ్డిగారి ఇంటిలో మూడు రాత్రులు ఉండి ఒకనాడు వారి నట్టింట ధుని వెలిగించి, ఇంటి లోపల కూర్చోవటం విశేషం. నాల్గవరోజు ఉదయం శ్రీస్వామివారు. "సిద్దలయ్య కొండకు వెళ్ళాలి బండి తీసుకురా" అన్నారు. బండి వచ్చింది. సామానులన్నీ బండిలో వేసి శ్రీస్వామివారిని కదలమన్నారు భక్తులు. కానీ ఆయన, "ఇప్పుడు పోవడానికి లేదు, బండి వానికి రూ. 6/- ఇచ్చి పంపండి" అని 4, 5 సార్లు చెప్పారు. బండి వానికి అంత డబ్బు ఎందుకివ్వాలో ఎవరికీ అర్థంగాలేదు. కాని బండివాడు రోజూ గనిలోకి పోయి కూలి చేసి బాడుగ సంపాదించుకొనేవాడు. ఆ రోజు అతడు బండి కట్టడం వలన అతడికి పనిపోయింది. కనుక ఆ కూలి మనమే ఇవ్వాలని శ్రీస్వామివారి భావం. సాయినాథుడు చెప్పినట్లు, "ఎవరి సేవనూ ఉచితంగా తీసుకోవద్దు. ఎలాంటి

సేవకైనా ఉదారంగా ప్రతిఫలమివ్వాలి". ఈ ధర్మాన్ని శ్రీస్వామివారు ఎంత చక్కగా పాటిస్తున్నారో చూడండి. బండి దొరకడం కష్టం గనుక శ్రీస్వామివారిని సేవకులు ఆ రోజే బయలుదేరమన్నారు. కానీ శ్రీస్వామివారి ఆజ్ఞకు తిరుగేముంది. బండిలో సామానులు దించి బండి వానికి ఆరు రూపాయలిచ్చి పంపినంతవరకు శ్రీస్వామివారు వదలలేదు. అమాయకులైన సేవకులు బండివానితో 'రేపు వచ్చి శ్రీస్వామివారిని వదిలిపెట్టమన్నారు. కానీ శ్రీస్వామివారు అప్పుడు కూడా ఆరు రూపాయలివ్వందే వప్పుకుంటారా?

శ్రీస్వామివారి చెల్లెలు మంగమ్మ, శ్రీస్వామివారిని చాలా ప్రేమగా చూసేది. వీరు ఎక్కడెక్కడో తిరిగి ఇంటికి వచ్చేసరికి ఎంత ఆకలియైనా ఈమె వారికోసం అన్నం దాచి పెట్టి ఎదురు చూచేది. అందులకు శ్రీస్వామివారి కుటుంబ ఆస్తిలో తమ వాటా ఈమెకే ఇవ్వమని తమ సోదరులను ఆజ్ఞాపించారు. వారలానే ఆమెకిచ్చారు. కృతజ్ఞతంటే ఎలా వుండాలో శ్రీస్వామివారు పాటించి చూపారు.

కొట్టికూటి బుజ్జయ్య గారికి శ్రీస్వామివారు ఒకనాడు ఒక మాట చెప్పారు. "అయ్యా నన్ను కనిపెట్టుకొని ఉండే వాళ్ళను కనిపెట్టుకొని ఉండు" అన్నారు. అందుచేతనే శ్రీస్వామివారు సమాధి చెందిన తరువాత గూడా శ్రీస్వామివారికి సేవ చేసిన వారి నందరిని ఆయన ఆదరంగా సేవించుకొనుచున్నాడు. **నిజమైన సద్గురుసేవ సద్గురువు యొక్క మహాసమాధి అనంతరం కూడా కొనసాగుతుంది. అందుకే మన ప్రాచీన శాస్త్రాలు నైష్ఠిక బ్రహ్మచారి (జీవితాంతం బ్రహ్మచర్యం పాటించేవారు) ఎల్లప్పుడూ**
54 **గురువు చెంతనే ఉండాలని, గురువు పరమపదించినట్లయితే వారి అగ్నిహోత్రాన్ని వారి ప్రత్యక్షరూపంగా సేవిస్తూ జీవితాంతం ఉండాలనీ చెపుతాయి.** శ్రీ సాయి ఆ నియమాన్ని పాటించారు. శ్రీస్వామివారు కూడా అలానే చేసి యుండవచ్చు. అందుకే గాబోలు శ్రీసాయిని వారు తమ సోదరులని వ్యవహరించారు. అలానే సచ్ఛిష్యుడు తన గురు బంధువులను అంటే తన సాటి శిష్యులను గూడా ప్రేమతో ఆదరించడం ధర్మం.

**"బ్రేవ్‌మని త్రేంపే వాడికి కాదయ్యా, ఆకలై కొంగుపట్టేవారికి అన్నం**
55 **పెట్టాలయ్యా" అన్నారు శ్రీస్వామివారు.**

శ్రీస్వామివారు రెండు మూడు రోజులు ఆహారం లేకుండా ఉన్నప్పుడు కూడా అన్నం తినే వేళయితే తన బృందములోని వారేగాక, **దర్శనార్థం** 56
**వచ్చిన వాళ్ళందరూ భోజనాలు పూర్తిచేశాకనే శ్రీస్వామివారు గంజి త్రాగేవారు. తన వారందరూ భోంచేశాకనే యజమాని భోంచేయాలని ధర్మశాస్త్రం చెబుతుంది.**

శ్రీస్వామివారు అన్నంలో కేవలం పచ్చి ఎల్లికారం తినేవారు. మజ్జిగ ఇస్తే త్రాగేవారు లేకుంటే లేదు. రుచి విచక్షణగానీ, ఉడికిందా, ఉడకలేదా అనిగానీ చూచేవారు కాదు. ఒకప్పుడు భక్తులు సజ్జ సంగటి వండుతున్నారు. అది సగమే ఉడికింది. 'ఉడకకపోయినా పర్వాలేదు పెట్టమన్నారు' శ్రీస్వామివారు. అందులోకి కూరలేదంటే, 'మీరు కూరలో వేసుకొనే ఎల్లిపొడి వెయ్యండి' అన్నారు. ఆ భక్తులు **ఉప్పులేని మిరప్పొడి వేస్తే వేడి వేడిగా**
**వున్న సంగటిలో ఆ మిరప్పొడే అద్దుకొని శ్రీస్వామివారు తిన్నారు. ఆహారం** 57
**ఆకలికే కాని రుచికి కాదు. ఇది వైద్య శాస్త్రానికి, సాధనకూ ప్రధాన సూత్రం.**

మంగలివాడు తమకు గడ్డం చేసినందులకు రెండు రూపాయలిచ్చేవారు. అందరూ ఇచ్చేది యాభై పైసలు మాత్రమే. ఇదే విధంగా చాకలికి అందరూ ఇచ్చేదానికంటే రెట్టింపు పైకం ఇప్పించేవారు శ్రీస్వామివారు. భక్తులతో, 'ఎలాంటి సేవకైనా ఉదారంగా ప్రతిఫలమివ్వాలి' అన్నారు శ్రీ సాయి. మహాత్ములందరి ఆచరణ ఒకే విధంగా వుంటుంది.

వల్లపురెడ్డి ఆదినారాయణరెడ్డిగారు ఒకరోజు శ్రీస్వామివారిని నెల్లూరు నుండి పెనువర్తిలోని తన ఇంటికి కారులో రమ్మన్నారు. శ్రీస్వామివారు 'పై వాళ్ళు వప్పుకోరు' అన్నారు. రెడ్డిగారు కాస్త ఆలోచించి 'స్వామీ! మనవాళ్ళ నందరినీ బస్సులో తీసుకువస్తాను. మీరు కారులో పదండి' అని ప్రార్థించాడు. శ్రీస్వామివారు 'అట్లాగయితే పదయ్యా' అని బయలుదేరారు. కారుకుపోను మిగిలిన వారిని రెడ్డిగారు బస్సులో పెనువర్తికి తీసుకుపోయారు.

రెడ్డిగారితో తాను కారులో వెళ్ళితే అది ధర్మవిరుద్ధమని పైవాళ్ళు ఒప్పుకోరని చెప్పారు. వారు బస్సులో వస్తారని చెప్పగానే అంగీకరించారు. శ్రీస్వామివారికి కాళ్ళు బాగుండి నడువగల్గినట్లయితే అందరకూ ఒకే రకమైన వాహనముంటేనే కదలి వుండెడివారు.

ఒకనాడు శ్రీస్వామివారు భోంచేసే విస్తర్లో కుక్క మూతి పెట్టింది. దాన్నేమీ అనకుండా శ్రీస్వామివారు ఇవతల కొచ్చేశారు. కుక్క తృప్తిగా తిని వెళ్ళిపోయింది.

శ్రీస్వామివారు కుక్కలకు అన్నం పెడితే అవి తమ జాతి వైరం మాని అన్ని కుక్కలూ సామరస్యంగా తినేవి. ఇదే విధంగా శ్రీస్వామివారి భక్తురాలు తులశమ్మ అన్నం పెడితే కుక్కలు, పిల్లులు వైరం మాని ఒకే విస్తర్లో తినేవి.

ఒకరోజు శ్రీస్వామివారు నిద్రలేస్తూనే 'ఈరోజు ఎవ్వరూ నోరు విప్పకూడదయ్యా' అని పదే పదే చెపుతున్నారు. శ్రీస్వామివారు ఎందుకా విధంగా చెపుతున్నారో ఎవరికీ బోధపడలేదు. కొంత సేపటికి ఆశ్రమంలో ఐదు ధోవతులు కలిపి తయారు చేసిన మంత్రం వేసే గుడ్డ ఎవరో దొంగలెత్తుకు పోయారని ఆ విషయమై దొంగలను తమ సేవకులు దూషిస్తారని శ్రీస్వామివారు అలా చెప్పారని సేవకులు తెలుసుకున్నారు.

ఒకరోజు ఆశ్రమంలో నీళ్ళు కాచుకునే పెద్ద రాగి అండా దొంగలెత్తుకు పోయారు. శ్రీస్వామివారికి చెపితే 'వాళ్ళకు లేకే గదయ్యా ఎత్తుకుపోయారు. వాళ్ళను మనమేమీ అనకూడదే!' అని సెలవిచ్చారా ధర్మప్రభువు. 'ఉదాసీనోగతవ్యథః' అని గదా శాస్త్రం.

